



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 184 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | మంగళవారం 10 మార్చి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :184 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | TUE 10 MARCH 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం

- నంద్యాల జిల్లా కొత్త బురుజులో రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్న సీఎం
- రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో కొత్త పాస్‌పుస్తకాలు
- కేంద్ర సాయంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపబోమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నంద్యాల జిల్లా కొత్త బురుజు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందని స్పష్టం చేశారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో రైతులు, పేదల భూములను లాక్కునే ప్రయత్నం చేశారని ఆరోపించారు.రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ ఆక్రమణల కోసమే గత ప్రభుత్వం 1.95 కోట్ల ఎకరాలను సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టిందని సీఎం మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి, రికార్డుల్లోని తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపై తమ ఫోటోలు వేసుకుని రూ.750 కోట్లు వృథా చేశారన్నారు. రైతుల సమక్షంలోనే కొలతలు వేసి, వారి ఆమోదంతోనే ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా కొత్త పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని, దీనివల్ల రికార్డులను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని, అధికారులు తప్పు చేసినా ఇట్టే తెలిసిపోతుందని పేర్కొన్నారు.రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఇందుకోసం పూర్వోదయ పథకం కింద కేంద్రం రూ.30 వేల కోట్లు ఇస్తుందని తెలిపారు. కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిందని, కూటమి ప్రభుత్వం ఛార్జీలు పెంచబోదని హామీ ఇచ్చారు. అలాగే, తిరుపతి లడ్డూ వ్యవహారంపై ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే ఎలాంటి చర్యలనూ సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.



## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

- మంత్రి నారా లోకేశ్ ఘనస్వాగతం పలికిన స్థానికులు, టీడీపీ శ్రేణులు
- భారీ ర్యాలీ మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి
- ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు లాంఛనంగా ఆవిష్కరించారు. ఇవాళ రేవేంద్రపాడు చేరుకున్న మంత్రి లోకేశ్ కు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరిగింది. విగ్రహావిష్కరణ తరువాత అక్కడ ఉన్న ఎన్టీఆర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు లోకేశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో

మిగతా 2లో



## అవి ప్రభుత్వ హత్యలే

- రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి
- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
- 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు

మిగతా 2లో



## జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గుతుంది

- కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయన్న స్టాలిన్
- అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన
- జమిలి ఎన్నికలతో జాతీయస్థాయి పార్టీలకే ప్రయోజనమని ఆందోళన

మిగతా 2లో

## అమరావతిలో టీటీడీ ఆలయం కోసం రూ. 12.5 కోట్లు పెట్టి భూమి కొనడం ఏమిటి?

- అమరావతి వెంకటాయపాలెంలో శ్రీవారి ఆలయ నిర్మాణం
- సాధారణంగా ఆలయాల నిర్మాణానికి భక్తులు లేదా సంస్థలు ఉచితంగా భూములు ఇస్తారన్న భూమన
- భక్తుల సొమ్మును టీటీడీ దుర్వినియోగం చేసిందని విమర్శ

మిగతా 2లో





## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ మంత్రి నారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఐదేళ్ల పాలనను 'చెత్త పాలన'గా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాల సమస్య రాష్ట్రానికి పెను సవాలుగా మారిందని ఆయన మండిపడ్డారు. వైసీపీ హయాంలో పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం వల్లే నేడు భారీస్థాయిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఐ రాష్ట్రవ్యాప్తంగా సుమారు

మిగతా 2లో



## ఏపీ మద్యం కుంభకోణం కేసు.. ఈడీ దర్యాప్తు ముమ్మరం


- ఈడీ విచారణకు హాజరైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య
- రెండు గంటల విచారణ తర్వాత వెళ్లిపోయిన ధనుంజయరెడ్డి
- నగదు రూపంలో లావాదేవీలపై ఈడీ అధికారుల ప్రశ్నలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో విచారణను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముమ్మరం చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న కె.ధనుంజయరెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య

మిగతా 2లో

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది

- పశ్చిమాసియాలో గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు
- ఇరాన్‌కు వ్యూహాత్మక మద్దతును ప్రకటించిన పుతిన్
- ఇరాన్ నేతల మృతి పట్ల తీవ్ర సంతాపం



పెన్ పవర్ డెస్క్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ

మిగతా 2లో

## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం



- రాజ్యసభ సభ్యులుగా తెలంగాణ నుంచి ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ
- ఇద్దరికీ ధృవపత్రాలు అందించిన రిటర్నింగ్ అధికారి
- సమస్యలను పరిష్కరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్న వేం నరేందర్ రెడ్డి

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపిస్తానని రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ తరపున రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇద్దరికీ రిటర్నింగ్ అధికారి ధృవపత్రాలను

మిగతా 2లో

## ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సేఫ్ కాదు బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

- జాతి వివక్ష, దాడుల ఘటనల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ
- బలమైన, చట్టపరమైన చట్రాలు అవసరమన్న బీజేపీ ఎంపీ
- అట్రాసిటీ లాంటి చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ తపిర్ గావో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఈశాన్య రాష్ట్రాల ప్రజల భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రజలకు ఢిల్లీ సురక్షితం కాదని ఆయన అన్నారు. దేశ రాజధానిలో జాతి వివక్ష, దాడుల సంఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు.

మిగతా 2లో



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సైబర్ క్రైమ్ ఎస్సైలు

- రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ ఎస్సైలు
- ఒక కేసు విషయంలో లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసిన వైనం
- ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# ప్రమాదపుటంచున ప్రజారోగ్యం

ఆహార భద్రత ఏ ప్రభుత్వానికైనా అత్యంత ప్రాథమిక బాధ్యతల్లో ఒకటి. ప్రజలు తాగే పాలు, తినే తిండి భద్రంగా ఉన్నాయా అనే విషయంలో నమ్మకం లేకపోతే, పాలనపట్ల తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి. భారతదేశంలో తరచుగా వెలుగులోకి వస్తున్న పాలకల్తీ ఘటనలు, అలాగే నిద్రపోతున్న నియంత్రణ వ్యవస్థ, అమలు కాని ఆహార భద్రత చట్టాలు, ఆహార భద్రతను నిర్ధారించాల్సిన వ్యవస్థ ఇంకా సరైన స్థాయిలో పనిచేయడం లేదని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒకే వ్యాపారి సరఫరా చేసిన కల్తీ పాలు తాగినందున వందకుపైగా కుటుంబాలు ప్రభావితమయ్యాయి. తొమ్మిది మంది తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో ప్రాణాలు కోల్పోయారు. చిన్నపిల్లలు సహా పలువురు ఇంకా పదుల సంఖ్యలో వెంటిలేటర్‌పై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ దుర్ఘటన తర్వాత కూడా కల్తీ పదార్థాన్ని గుర్తించడానికి రాష్ట్రం వెలుపల ఉన్న ప్రయోగశాలల నివేదికలు రావాల్సి వచ్చింది. స్థానిక స్థాయిలో తక్షణంగా పరీక్షించే సామర్థ్యం లేకపోవడంవల్ల, ప్రమాదాన్ని ముందుగానే అరికట్టాల్సిన వ్యవస్థ ప్రాణనష్టాల తర్వాత మాత్రమే స్పందించింది. ఇలాంటి సమయంలో ఆహార భద్రత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యంగా ఉండాలి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం డ్రాఫ్ట్ పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై దృష్టి సారించింది. పోషణ –శిక్ష సురక్ష ప్యాకేజ్‌ద్వారా రాష్ట్రంలో మొత్తం ఫెర్టిలిటీ రేటును 1.5 నుంచి 2.1కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మూడో బిడ్డకు ప్రోత్సాహకరంగా ప్రసవ సమయంలో రూ. 25,000, ఐదేళ్లపాటు ప్రతి నెల రూ. 1,000 ఆర్థిక సహాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్య ఇవ్వాలని ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఈ విధానాన్ని ప్రవేశపెడుతూ, జననాల రేటు తగ్గిపోతే జపాన్, ఇటలీ, దక్షిణకొరియా వంటి దేశాల్లో ఎదురైన జనాభా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక జనాభా ప్రణాళిక అవసరమే అయినప్పటికీ, పాలకల్తీ వంటి తక్షణ ప్రజాఆరోగ్య సమస్యలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని విమర్శకులు అంటున్నారు.

దేశవ్యాప్తంగా కూడా పాలనాణ్యతపై ఆందోళన కలిగించే విషయాలు బయటపడుతున్నాయి. భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ నిర్వహించిన సర్వేలు, పెద్ద సంఖ్యలో పాల నమూనాలు నాణ్యత ప్రమాణాలను తీరకపోవడం చూపిస్తున్నాయి. పాలలో నీరు కలపడం అత్యంత సాధారణమైన కల్తీ విధానం. దీనివల్ల పాలపోషక విలువ తగ్గిపోవడమే కాకుండా, కలుషిత నీరు వాడితే పురుగుమందులు, భారీ లోహాలు వంటి హానికర పదార్థాలు కూడా చేరే ప్రమాదం ఉంది. కొన్ని నమూనాల్లో డిటర్జెంట్లు, యూరియా, స్టార్చ్, గ్లూకోజ్, ఫార్మలిన్ వంటి పదార్థాలు కూడా కనిపించాయి. ఇవి పాల మందాన్ని పెంచడానికి లేదా నిల్వకాలాన్ని పెంచడానికి ఉపయోగిస్తారు. అయితే ఇవి ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. వైద్య పరిశోధనలు చూపుతున్నట్లుగా, ఇటువంటి కల్తీ పదార్థాలు జీర్ణాశయ సమస్యలు, ఆహార విషబాధ, అవయవాల నష్టం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. మునుపటి సర్వేలు పరీక్షించిన నమూనాల్లో దాదాపు 70 శాతం నాణ్యత ప్రమాణాలను తీరలేదని సూచించాయి. అయితే అన్ని నమూనాలు ప్రమాదకరంగా ఉండేవి కావు.

ఎఫ్ఎస్ఎస్ఎఐ నిర్వహించిన సమగ్ర జాతీయ సర్వేలో దేశవ్యాప్తంగా 6,432 నమూనాలను పరీక్షించారు. వాటిలో కొద్దిపాటి నమూనాల్లో మాత్రమే హైడ్రోజన్ పెరాక్సైడ్, డిటర్జెంట్లు, యూరియా వంటి ప్రమాదకర కల్తీలు కనిపించాయి. కానీ దాదాపు 41 శాతం నమూనాలు కొవ్వు, సాలిడ్ నాట్ ఫ్యాట్ వంటి ముఖ్య నాణ్యత ప్రమాణాలను తీరలేదని వెల్లడైంది. ఈ సర్వేలో 5.7 శాతం నమూనాల్లో అఫ్లాటాక్సిన్ ఎం1 అవశేషాలు కనిపించాయి. ఇది పశువులకు ఇచ్చే ఆహారంలో కలుషితం కారణంగా పాలలో చేరుతాయి. ఇది డెయిరీ వ్యవసాయం, సరఫరా నిర్వహణలో ఉన్న సమస్యలను సూచిస్తుంది. ఈ వివరాలు పాల భద్రత, పాల నాణ్యత మధ్య ఉన్న ముఖ్యమైన తేడాను చూపిస్తున్నాయి. భద్రత నాణ్యతను నిర్ధారించడం కేవలం నియంత్రణ సమస్య కాదు, అది కీలకమైన ప్రజాఆరోగ్య బాధ్యత. ప్రభుత్వాలు ఆహార పరీక్షా ప్రయోగశాలలను బలోపేతం చేయాలి, తగిన సంఖ్యలో నిపుణులను నియమించాలి, డెయిరీ సరఫరా వ్యవస్థపై కఠిన పర్యవేక్షణ అమలు చేయాలి. ఈ చర్యలు తీసుకోకపోతే, ప్రతి రోజు కోట్లాది వినియోగదారుల మనసులో ఒక ప్రశ్న మిగిలిపోతూనే ఉంటుంది. మనము తాగే పాలు నిజంగా భద్రమేనా?

# ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సేఫ్ కాదు
# బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని అన్నారు. ఈశాన్య ప్రాంతానికి చెందిన ప్రజల రక్షణకు బలమైన చట్టపరమైన చట్రాలు అవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ ప్రభుత్వం ఉన్న దేశ రాజధానిలో ఈశాన్య ప్రజలపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలపై జాతి వివక్షత చూపడంతోపాటు దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఢిల్లీలోనే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రోపాలిటన్ నగరాల్లో కూడా ఈశాన్య ప్రాంతాల ప్రజలు జాతి వివక్ష, దాడులు, హత్యలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. కేంద్ర హోంమంత్రిని కలిసి అట్రాసిటీ లాంటి చట్టాన్ని తీసుకురావాలని కోరతామని తపిర్ గావో అన్నారు.

# అవి ప్రభుత్వ హత్యలే

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 11 మంది మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలను ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, ఆహార భద్రతా వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని ఆరోపించారు.

నేడు రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, అధికారుల ఉదాసీనత వల్లే జరిగిందని అన్నారు. వరలక్ష్మి అనే పాల వ్యాపారి దాదాపు 11 ఏళ్లుగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. అధికారులకు తెలియకుండా ఇన్నేళ్లుగా అక్రమ వ్యాపారం ఎలా సాధ్యమైందని ఆమె ప్రశ్నించారు. ఇథిలీన్ గ్లైకాల్ కలిపిన పాలు తాగడం వల్లే పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, కొందరు వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం, తాగునీరు సహా అన్ని నిత్యావసరాలు కల్తీమయం అవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజమండ్రి వంటి నగరానికి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండటం, ఆయన కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరతకు నిదర్శనమన్నారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక, పరిపాలనా బాధ్యత వహించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో వెంటనే భారీగా నియామకాలు చేపట్టి, కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. బాధితులను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు పరామర్శించకపోవడం సరికాదని అన్నారు. సామాన్య ప్రజల పట్ల ఆయన వైఖరి ఏంటో దీని ద్వారా తెలుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆహార భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.

## జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గుతుంది

వన్ నేషన్ వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మండిపడ్డారు. జమిలి ఎన్నికల విధానంపై ఆయన స్పందిస్తూ, ఈ విధానం దేశానికి ఒక పరిష్కారం చూపిస్తుందేమో కానీ, అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్ సభకు, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపడమంటే భారతదేశ సమాఖ్య నిర్మాణం, ప్రజాస్వామ్య వైవిధ్యం దెబ్బతింటుందని అన్నారు. రాష్ట్రాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాసినట్లవుతుందని విమర్శించారు. జమిలి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయి పార్టీలకే ప్రయోజనం చేకూరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాంతీయ సమస్యలు, ప్రజల మనోభావాలు పక్కకు వెళతాయని అన్నారు. కేవలం ఖర్చు తగ్గుతుందనే కారణంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకూడదని అన్నారు.

# వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

- మొదటి పేజీ తరువాయి

కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్) ప్లాంట్లు ప్రారంభించామని, వాటిలో రెండు పూర్తి చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ ప్లాంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో చెత్త సమస్య ఇంత తీవ్రరూపం దాల్చిందని ఆయన ధ్వజమెత్తారు.

భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను

అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సైబర్ క్రైమ్ ఎస్సైలు

ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు ఎస్సైలు ఏసీబీకి అడ్డంగా దొరికిపోయారు. ఒక కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే... ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఐ బాబునాయక్, ఎస్ఐ ప్రమోద్ ఒక కేసు విషయంలో నిందితుడిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు, నోటీసులు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేసేందుకు లక్ష రూపాయలను లంచంగా డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించడంతో వారు పక్కా ప్లాన్ వేశారు. ఫిర్యాదుదారు నుంచి ఆ లక్ష రూపాయల నగదును ఎస్ఐలు తీసుకుంటుండగా, మాటు వేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ బృందాలు విస్తృతంగా సోదాలు నిర్వహించాయి.

# అమరావతిలో టీటీడీ ఆలయం కోసం రూ. 12.5 కోట్లు పెట్టి భూమి కొనడం ఏమిటి?

ముఖ్యమంత్రి చంద్రబాబు, టీటీడీ ప్రస్తుత పాలకమండలిపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలోని వెంకటాయపాలెంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి టీటీడీ తీసుకున్న నిర్ణయాలను ఆయన తప్పుబట్టారు.

శ్రీవారిని కూడా రాజకీయ అవసరాలకు వాడుకునేలా చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని భూమన ఆరోపించారు. సాధారణంగా దేవుడి ఆలయాల నిర్మాణానికి భక్తులు లేదా సంస్థలు ఉచితంగా భూములు ఇస్తాయని, కానీ అమరావతిలో టీటీడీ ఆలయం కోసం రూ. 12.5 కోట్లు వెచ్చించి భూమిని కొనడం ఏంటని ఆయన ప్రశ్నించారు. టీటీడీ చరిత్రలో ఎప్పుడూ ఆలయాల కోసం భూమిని కొనుగోలు చేసిన దాఖలాలు లేవని, ఇది భక్తుల సొమ్మును దుర్వినియోగం చేయడమేనని మండిపడ్డారు. వివిధ ప్రైవేట్ సంస్థలకు ఉచితంగా భూములు కేటాయిస్తున్న ప్రభుత్వం, దేవుడికి మాత్రం భూమిని అమ్ముతోందని విమర్శించారు. టీటీడీ చెల్లించిన రూ. 12.5 కోట్ల సొమ్మును సీఆర్డీఏ వెంటనే వెనక్కి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

మరోవైపు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలపైనా భూమన స్పందించారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవిలో ఉండటం సరికాదని, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల తిరుమలలో నెయ్యి ట్యాంకర్ బోల్తా పడటం వంటి ఘటనలు స్వామివారు ఆగ్రహించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు.

## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ఆయన కాసేపు ముచ్చటించి, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసరనేని జశ్వంత్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశినేని శ్రీఅనిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానికులు తరలిరావడంతో రేవేంద్రపాడులో కోలాహలం నెలకొంది.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

దురాక్రమ ణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యా–ఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు.. ఈడీ దర్యాప్తు ముమ్మరం

- మొదటి పేజీ తరువాయి

ఈడీ విచారణకు హాజరయ్యారు. రెండు గంటల విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా... ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని ఎలా రూపొందించారు? కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు ఎందుకు నిర్వహించారు? అనే అంశాలపై ఈడీ అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా పాప్యులర్ బ్రాండ్లను కాదని, కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న కారణాలపై సమాచారాన్ని రాబట్టేందుకు ఈడీ అధికారులు ప్రయత్నించారు.. ఈ కుంభకోణం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 4,000 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ప్రాథమికంగా అంచనా వేసింది. అక్రమ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించి, తిరిగి నిందితుల ఖాతాల్లోకి చేరేలా ప్రణాళిక రచించినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులైన రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు చెందిన రూ. 441 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

- మొదటి పేజీ తరువాయి

అందించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తానని అన్నారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు... సునీల్ నాయక్ విచారణ పొడిగింపు



ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి ఎం. సునీల్ నాయక్ ఐదో రోజు విచారణ ముగిసింది. గుంటూరులోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో విచారణ అధికారి, విజయనగరం ఎస్పీ దామోదర్ ఆయనను ప్రశ్నించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.. దాదాపు ఏడు గంటల పాటు ఈ విచారణ కొనసాగింది. సీసీఎస్ స్టేషన్‌కు తరలించడానికి ముందు, సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో రఘురామ కస్టోడియల్ టార్చర్ ఘటనకు సంబంధించి పోలీసులు సీన్ రీక్రియేషన్ చేసినట్లు సమాచారం. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు మార్చి 5 నుంచి 9వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సునీల్ నాయక్ పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారంతో ఈ విచారణ ముగుస్తుందని అంతా భావించారు. అయితే, సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ప్రభుత్వం తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా.. సునీల్ నాయక్ తరపు న్యాయవాదులకు వాదనలు వినిపించేందుకు న్యాయస్థానం మార్చి 12 వరకు అవకాశం కల్పించింది.

విచారణ అధికారి కోరిక మేరకు, మార్చి 12 వరకు విచారణకు హాజరుకావాలని హైకోర్టు సునీల్ నాయక్‌ను ఆదేశించింది. దీంతో మరో మూడు రోజుల పాటు ఆయనను విచారించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గత ప్రభుత్వ హయాంలో రఘురామకృష్ణరాజు సీఐడీ కస్టడీలో ఉన్నప్పుడు కాళ్లు వాచి, నడవలేని స్థితిలో కోర్టుకు హాజరైన ఘటన ఈ కేసుకు ప్రధాన కేంద్రం అన్న విషయం తెలిసిందే.


## ప్రధాన కాలువలు గెడ్డలను శీలించిన:జీవీఎంసీ ఎడిసి నల్లనయ్య



**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 9:**జీవీఎంసీ ఏ డి సి పి.నలనయ్య 11వ వార్డు డ్రైవర్స్ కాలనీ,ప్రియదర్శని కాలనీ బాలాజీ నగర్ ప్రధాన పెద్ద కాలువలను పరిశీలించి తక్షణమే ర్యాంపులు వేయమని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిఆదేశించారు. ఈ పర్యటనలో ఏపీ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ముగడ రాజారావు ఏ ఎమ్ హెచ్ ఓ ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్. బంగారాజు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు,

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## మహిళా శిశు సంక్షేమ శాఖ లో ఉద్యోగాల భర్తీ కి దరఖాస్తుల ఆహ్వానం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ విశాఖపట్నం
ప్రెస్ నోట్
నోటిఫికేషన్ నెం. 286/A1/2023. Dt: 09.03.2026

అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ పరిధిలో జిల్లా స్థాయిలో ఖాళీగా ఉన్న పలు కాంట్రాక్ట్ పోస్టులను భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నాయి.

జిల్లాలోని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (DCPU) లో Social Worker-1 పోస్టు, Outreach Worker-1 పోస్టు మరియు Specialized Adoption Agency (SAA) లో Doctor (Part Time)-1 పోస్టు, Ayah - 1 మరియు మిషన్ శక్తి క్రింద వన్ స్టాప్ సెంటర్ (OSC) లో Multi-Purpose Staff / Cook (Women) -1 పోస్టు మరియు Security Guard / Night Guard (Women)-1 పోస్టు ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయబడనున్నాయి.

ఈ పోస్టులకు 01.07.2025 నాటికి 25 నుండి 42 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. అర్హతలు, ఎంపిక విధానం మరియు ఇతర వివరాలు జిల్లా అధికారిక వెబ్‌సైట్ http://allurisitharamaraju.ap.gov.in లో అందుబాటులో ఉన్నాయి.

అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా (CV) మరియు అవసరమైన సర్టిఫికెట్ల ప్రతులతో కూడిన దరఖాస్తులను 10.03.2026 నుండి 25.03.2026 సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి కార్యాలయం, తలారిసింగి, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా-531024 చిరునామాకు సమర్పించవలసిందిగా కోరడమైనది.

జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమం
మరియు సాధికారత అధికారిణి
అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు.

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 9:** మహిళా శిశు సంక్షేమ శాఖ లో ఒప్పంద పద్ధతిపై వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా శిశు సంక్షేమ, సాధికారత అభివృద్ధి అధికారిని ఝాన్సీరామ్ పాడల్ తెలిపారు. ఇందుకు సంబంధించి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు . అభ్యర్థుల వయస్సు జూలై 2025 నాటికి 42 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ధృవపత్రాలను ఈనెల 10 నుంచి 25 సాయంత్రం 5 లోగా పాడేరు తలార్ సింగి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పోస్టుల పూర్తి వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వం వెబ్సైట్లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

## ప్రజా ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం కల్పించాలి






**జిల్లా కలెక్టర్ హారేందిర ప్రసాద్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 09 :**ప్రజల నుంచి వచ్చే అర్జీలను పునరావృతం కాకుండా శాశ్వతంగా పరిష్కరించేలా అధికా రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ ఆదేశించారు. సోమవా రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ (గ్రీవెన్స్ రెడ్రెస ల్ సిస్టమ్) కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జా యింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి కూడా పాల్గొ న్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి న అర్జీదారుల సమస్యలను కలెక్టర్ ఓపికగా విని, అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. సమస్యలకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరి ష్కారం కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులకు సూచించా రు. జిల్లా స్థాయి అధికారులు అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రతిరోజూ శాఖాపరమైన సమీక్షలు నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన విన తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకే సమస్యపై అర్జీలు మళ్లీ మళ్లీ వస్తే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 425 వినతులు అందాయి. వాటిలో పోలీసు శాఖకు సంబంధించినవి 22, జీవీఎం సీకి సంబంధించినవి 62, ఇతర విభాగాలకు సంబంధించినవి 121, అలాగే రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించినవి 220 వినతులు ఉన్నట్లు అధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఆర్ఓ శేష శైలజ, ఏడీసీ సత్యవేణి తదితర జిల్లా స్థాయి అధికారు లు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి




**నిరుద్యోగ భృతి అమలు చేయాలి డీవైఎఫ్ఐ డిమాండ్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 09 :**నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హ రీంద్రప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నాయకులు మాట్లా డుతూ జిల్లాలోని నిరుద్యోగ యువత ఉద్యో గాల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించి శిక్షణ తీసు కుంటూ, రీడింగ్ రూములు మరియు హాస్టళ్లలో ఉండి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని చెప్పారు. అయితే ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల కాకపోవడంతో యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్స రాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించా రు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి రూ.3,000ను వెంటనే అమలు చేయాల ని డిమాండ్ చేశారు.అలాగే విశ్వవిద్యాలయా ల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫె సర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులతో పాటు లైబ్ర రీ, యానిమల్ హస్బండ్రీ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను కూడా తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ హరీం ద్రప్రసాద్ నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా ఉపా ధ్యక్షులు గణేష్, రాము, అరుణ్‌తో పాటు పలువురు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఆస్తి పన్నులు వసూలుకు జీవీఎంసీ అధికారులు చర్యలు

**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 09**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక మున్సిపల్ కార్యాలయం లో 2025-2026 సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు ఖాళీ స్థలం పన్ను బకాయిలు తక్షణం చెల్లించాలని. గాజువాక జోనల్ ఆఫీసులో ప్రచార ఆటో ను జీవియం సి అధికారులు ప్రారంభించారు . ఆర్ఓ రామ్ నారాయణ, ఎ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్, ఆర్ ఐ రెడ్డి మోహన్. రాజేంద్ర , సిబ్బంది పాల్గొన్నారు .



## ఆదాయ సముపార్జనలో లక్ష్యాలను సాధించాలి



**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**


**స్టాఫ్ రిపోర్డర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 09 :** ప్రభుత్వానికి వివిధ శాఖల ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. రిజిస్ట్రేషన్, రవాణా, గనులు భూగర్భ ఖనిజశాఖ, ఎక్సైజ్, అటవీ, వాణిజ్య పన్నులు తదితర ఆదాయ సముపార్జన శాఖల అధికారులతో తమ ఛాంబర్‌లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రతీశాఖ ప్రగతిని సమీక్షించారు. ఆయా శాఖల అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. కొన్ని శాఖల ద్వారా ఆదాయం తగ్గడానికి కారణాలను ఆరా తీశారు. ప్రతీ శాఖకు ఇచ్చిన లక్ష్యం మేరకు ఆదాయాన్ని సమకూర్చాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి తప్పనిసరిగా లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా రిజిస్ట్రార్ ఎస్.మోహనరావు, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ మణికుమార్, ఎఫ్ఆర్ఓ రాంనగేష్, ఎక్సైజ్ కమిషనర్ బి.శ్రీనాధుడు, జిఎస్టి జాయింట్ కమిషనర్ నిర్మలాజ్యోతి, గనుల శాఖ డిడి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారమే లక్ష్యం





**జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**

**పిజిఆర్ఎస్ కు 95 అర్జీలు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 08**: పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలతతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఫిర్యాదును వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్య అంటూ మన దగ్గరకు వచ్చిన వారికి సరైన పరిష్కారం చూపించడమే ప్రధాన ధ్యేయంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయపాలన, ప్రజాస్పందన, పారదర్శకత మీదే పరిపాలన ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి అధికారి చిన్న చిన్న ఫిర్యాదులకు కూడా సత్వరం స్పందించి అర్జీదారులకు పరిష్కారం చూపించగలిగితే అర్జీదారుల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు.

## యువతి యువకులు అన్ని రంగాల్లో రాణించాలి.

- సింగుపురంలో జాకరమ్మ తల్లి మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎల్విన్ పేట సిఐ.బి హరి.





**గుమ్మలక్ష్మీపురం మార్చ్ 09 పెన్ పవర్.** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం సాధించాలన్నారు. కురుపాం మండలం సింగుపురం గ్రామంలో ఆదివారం నాడు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జాకరమ్మ తల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుమ్మలక్ష్మీపురం,ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. గిరిజన ప్రాంతాల్లో ఉన్న యువతి యువకులు క్రీడల్లో చదువుల్లో ఎంతో నైపుణ్యం కలిగి ఉన్న. కానీ కొన్ని చిన్న చిన్న కారణాలవల్ల వెలుగులోకి రాలేకపోతున్నారు,అటువంటివారు ఎవరున్నా సరే నన్ను గాని మా పోలీస్ సిబ్బందిని గాని సంప్రదిస్తే తప్పనిసరిగా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలకు చెడు వెసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ క్రీడా పోటీలకు యువతకు ప్రోత్సహిస్తూ ఆర్థిక సహకారంగా పదివేల రూపాయలు సహాయం చేస్తూ 100 బాల్స్ ను అందజేస్తారు. సిఐ కు క్రీడాపోటీ నిర్వాహకులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## జనసేన పార్టీ సభ్యత్వాలు జోరు.

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పనితీరుపై ఆకర్షితులైన ప్రజలు.పార్టీ సభ్యత్వాల పై జోరు అందుకున్న ప్రజలు



**గుమ్మలక్ష్మీపురం మార్చి 09 పెన్ పవర్.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సేవలు ఆకర్షణమైన పరిపాలన విధానాన్నికి ఆకర్షితులై జనసేన పార్టీలో చేరేందుకు మక్కువ చూపిస్తున్నారు. ఈ విషయంపై జనసేన మండల అధ్యక్షుడు నేరేడుబిల్లి వంశీ అన్నాడు. కురుపాం మేజర్ పంచాయతీ కస్పగదబ వలసలో సోమవారం నాడు జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలహీన వర్గాలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను విశేషంగా కృషి చేస్తున్నారని గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి,డోలిమాతల్లేని రహదారిల నిర్మాణంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది సభ్యత నమోదు అధిక సంఖ్యలో జరుగుతుందని వంశి తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకుల,మురళి,రవి,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## కైలాస నాధుని ఉత్సవాలు విజయవంతంగా జరగాలి.

- ఉమాసహిత కైలాసనాధుని 43వ వార్షికోత్సవాలకు కురుపాం ఎమ్మెల్యే కి ఆహ్వానం.



**గుమ్మలక్ష్మీపురం మార్చి 09 పెన్ పవర్.** మండలంలో జరుగనున్న స్థానిక శ్రీశ్రీశ్రీ ఉమాసహిత కైలాసనాధుని 43వ వార్షికోత్సవ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరవ తోయక జగదీశ్వరి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ ఉత్సవాలు 2026,మార్చి 14,శనివారం నుండి మార్చి 18,బుధవారం వరకు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు స్వీకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు ఆదివారం నాడు గుమ్మలక్ష్మీపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు కుచ్చులు కట్టండి

- సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి
- పశుపక్ష్యాదులు కోసం నీరు ఏర్పాటు చేయ్యాలి



**విశాఖ మార్చి 9(పెన్ పవర్)** డాక్టర్ శశిప్రభ, సిఇఒ, సిఫా ట్రస్ట్ పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు కుచ్చులు కట్టండి అని సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా కోటవురట్లలోని తమ కార్యాలయంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ప్రతినిధి జె. రాజేశ్వరి తో శిక్షణ ఇప్పించిన అనంతరం నిర్వహించిన సమావేసంలో ఆమె మాట్లాడారు. పచ్చదనం పెంపొందించేందుకు 2006 నుండి 10వేల మందికి హరిత రాయబారులు (గ్రీన్ అంబాసిడర్స్) లకు శిక్షణ ఇచ్చిన తమ సంస్థ నిరంతరం పర్యావరణ, జీవావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తుంది అన్నారు. ధాన్యం కంకులు కుచ్చులు తోరణాలు తయారీ విధానం మీద ప్రతీ సంవత్సరం శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అన్నారు. తమ రైతులు, ఆదివాసీలు తమ జీవనంలో భాగంగా పశు పక్ష్యాదులకు నీరు ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశినీ కాపాడుకోవాలని కోరారు. ధాన్యం కంకులు కుచ్చులు చెట్ల కు పురుకూసతో కట్టి వేలాడ తీయడం, నీటి పాత్రలు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరికీ ఆనందంగా ఆనందం కల్పించె అంశం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పశు పక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో సిబ్బంది లోవకుమారి, రాజ్యలక్ష్మి, రామలక్ష్మి, సిందిరి కుమారి, మణి కాంతేశ్వరి, స్వప్న, నర్సింగ్, మూర్తి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యూనివర్శిటీలో ఘనంగా జాతీయ సదస్సు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 09 :** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సామాజిక సేవ విభాగం ఆధ్వర్యంలో "సంచార మరియు అర్ధసంచార గిరిజనుల సాంస్కృతిక జ్ఞానం -- జీవనోపాధి స్థిరత్వం: సామాజిక సేవ దృక్పథం" అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించబడింది.

ముఖ్య అతిథి పద్మశ్రీ గిరీష్ ప్రభుణే తన ప్రసంగంలో సంచార మరియు విముక్త గిరిజన సమాజాలు భారతదేశ సాంస్కృతిక వారసత్వంలో కీలకమైన స్థానాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమాజాలు అనేక కళలు, వృత్తులు, సంప్రదాయ జ్ఞానం మరియు ప్రకృతితో అనుబంధమైన జీవన విధానాలను కలిగి ఉన్నప్పటికీ, సామాజికంగా ఇంకా పలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విద్య, ఉపాధి మరియు సామాజిక గుర్తింపు ద్వారా ఈ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువతలో నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక అవగాహన పెంపొందించడం ద్వారా సంచార గిరిజన సమాజాల జీవనోపాధిని అభివృద్ధి చేయ వచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో ప్రసంగించిన ఇన్‌చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ భారతదేశంలో సంచార మరియు అర్ధసంచార గిరిజన సమాజాలు శతాబ్దాలుగా తమ ప్రత్యేక సాంస్కృతిక సంప్రదాయాలను మరియు జీవన విధానాలను కొనసాగిస్తూ వస్తున్నాయని తెలిపారు. అయితే ఆధునికీకరణ, పట్టణీకరణ మరియు జీవనోపాధి మార్పుల కారణంగా వారి సంప్రదాయ జీవన విధానాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారి సాంస్కృతిక జ్ఞానాన్ని పరిరక్షిస్తూ జీవనోపాధి అవకాశాలను బలోపేతం చేయడం సమాజ శాస్త్రవేత్తలు, సామాజిక సేవకులు మరియు విధాన రూపకర్తల ప్రధాన బాధ్యతగా మారిందన్నారు.

విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు, మహారాష్ట్రకు చెందిన భట్కే విముక్త వికాస్ పరిషత్ సంస్థ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ సువర్ణ రావల్, సేవా భారతి దక్షిణ భారత ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ ఏక్కా చంద్రశేఖర్, కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా, సామాజిక శాస్త్రాలు మరియు మానవిక శాస్త్రాల పీఠాధిపతి ప్రొఫెసర్ ఎం. శరత్ చంద్రబాబు తమ ప్రసంగాలలో సంచార మరియు అర్ధసంచార గిరిజన సమాజాల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రభుత్వ పథకాలు, సామాజిక సేవ సంస్థలు మరియు విద్యాసంస్థలు పరస్పర సహకారంతో పనిచేస్తే ఈ వర్గాల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. గిరిజన సమాజాల సాంస్కృతిక సంపదను పరిరక్షిస్తూ వారికి విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి రంగాల్లో స్థిరమైన అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

సోషల్ వర్క్ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ నాగేష్ ఎం. సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ విభాగాధిపతులు, అతిథి ఆచార్యులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనల వెల్లువ





**కొత్తపేట,పెన్ పవర్, మార్చి 9:** కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పల్లి మంగాదేవి, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కంఠంశెట్టి శ్రీనివాసరావులను సోమవారం పలువురు నాయకులు, అధికారులు అభినందించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి ,కార్యాలయ సిబ్బంది కలిసి వారి స్వగృహాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి, సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

అలాగే పలివెల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, గౌడ సంఘం నాయకులు అత్తిలి వెంకటేశ్వరరావు తదితరులు కూడా నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను కలుసుకుని అభినందనలు తెలియజేశారు. రైతుల అభివృద్ధి, మార్కెట్ అభ్యున్నతికి కలిసి పనిచేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమైన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం



**విశాఖ దక్షిణం పెన్ పవర్ మార్చి 09 :** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో బాలికల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకుని హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. జబ్బర్ తోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సోమవారం నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుం దని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు చిన్న వయస్సులోనే ఈ వ్యాక్సిన్ వేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సర్వికల్ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు బాలిక లకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం అత్యంత ప్రయోజన కరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పని సరిగా ఈ వ్యాక్సిన్ వేయించేందుకు ముందుకు రావాలని సూచించారు. ప్రజల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ఇటు వంటి ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తోం దని ఆయన చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాలికల ఆరోగ్య భద్రతకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అమూల్య, డాక్టర్ బాలాజీ, డాక్టర్ సింధు, డాక్టర్ సందేశ్, సూపర్వైజర్ సూరిబాబు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అలాగే 37వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు రవి, కూటమి నాయకులు చిన్న, లక్ష్మణరావు, తాతారావు, సురేష్, పెద్దయ్యతో పాటు టిడిపి సీనియర్ నాయకుడు అక్కిరెడ్డి జగదీష్ తదితరులు హాజరయ్యారు.



## కాకినాడ జిల్లాలో రబీ సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు

**కాకినాడ, పెన్ పవర్, మార్చి 9:** కాకినాడ జిల్లాలో రబీ (దాళ్వా) సీజన్ 2025--26కు అవసరమైన యూరియా ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో అన్ని రకాల పంటలకు కలిపి మొత్తం 35,576 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నట్లు అంచనా వేయగా, మార్చి 2026 వరకు అదే మొత్తంలో అవసరం ఉండనుంది. ఇప్పటివరకు 33,973 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయబడింది. అలాగే 2026 మార్చి 9 నాటికి జిల్లాలో మొత్తం 5,753 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు

ప్రైవేట్ రిటైల్ డీలర్లు వద్ద -- 3017 మెట్రిక్ టన్నులు

ాూజం (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు) వద్ద -- 917 మెట్రిక్ టన్నులు

రైతు సేవా కేంద్రాల్లో -- 920 మెట్రిక్ టన్నులు

ప్రైవేట్ హోల్‌సేల్ డీలర్లు వద్ద -- 189 మెట్రిక్ టన్నులు

ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద -- 710 మెట్రిక్ టన్నులు

ఈ మొత్తంగా జిల్లాలో 5753 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరత లేదని, రైతులకు అవసరమైన యూరియా సరఫరా సంతృప్తికరంగా కొనసాగుతోందన్నారు.

జిల్లాకు వచ్చిన యూరియాను అవసరాన్ని బట్టి వివిధ మండలాల్లోని డీలర్లు, పీఏసీ ఎస్ మరియు రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సూచనలు

రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో బస్తాపై ముద్రించిన ఎంఆర్పీ (ఎంఆర్ పి) ధరను పరిశీలించి అదే ధర చెల్లించాలని, అలాగే తప్పనిసరిగా డీలర్ నుంచి రసీదు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇటీవల సాంకేతికంగా అభివృద్ధి చేసిన నానో యూరియా మరియు నానో డి.ఏ.పీ ఎరువులు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇవి సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎరువులను మళ్లింపు చేసినా లేదా ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా వారి లైసెన్సులు రద్దు చేసి ఎరువుల నియంత్రణ చట్టం--1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

# 14 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు ముందడుగు: కలెక్టర్ హరేందిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 09 :**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారిం చేందుకు 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన బాలికలందరూ హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం దిర ప్రసాద్ సూచించారు. సోమవారం కలెక్టరే ట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ కార్యక్రమంపై అధికారులకు కీలక సూచనలు ఇచ్చారు.జిల్లాలో కౌమార దశలో ఉన్న సుమా రు 17,743 మంది బాలికలను ఇప్పటికే గుర్తిం చినట్లు తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తి చేసి 15వ సంవత్సరంలోకి ప్రవేశించేలోపు వారికి జిల్లాలో ఏర్పాటు చేసిన 33 ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందించనున్నట్లు చె ప్పారు. ఈ టీకా కార్యక్రమం వచ్చే మూడు నెల లపాటు అందుబాటులో ఉంటుందని వివరిం చారు.టీకా తీసుకునే బాలికలు ముందుగా ఆహారం తీసుకుని రావాలని కలెక్టర్ సూచిం చారు. ఎవరైనా ఉదయం అల్పాహారం లేకుండా టీకా కేంద్రాలకు వస్తే అక్కడే కొంత ఆహారం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు. టీకా ఇచ్చిన తర్వాత కనీసం 30 నిమి షాలు పరిశీలనలో ఉంచాలని కూడా తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఏఎన్‌ఎంలు, నర్సులు టీకాలు వేయనున్నారని, ఆషా మరియు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో 14 ఏళ్ల బాలికలకు అవగాహన కల్పించి వారిని టీకా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. లూసి కార్డి లియా, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల ఉపాధి సామర్థ్యాల పెంపుకు ఏయూ కొత్త కార్యక్రమం



**ఏ.యు.పెన్ పవర్, మార్చి 09 :**విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతు న్నామని ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి +. పి .రాజశేఖర్ తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థుల కెరీర్ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ రెం డు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రా మ్‌ను సోమవారం ప్రారంభించారు.ఏయూ కెరీర్ ప్లా నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగ సమావేశ మందిరం లో ఈ కార్యక్రమం నిర్వహించారు."వెస్టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం" తో కలిసి "ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కెరీర్ మానిటరింగ్" పేరిట ఏర్పాటు చేసిన ఈ శిక్షణలో అధ్యాపకులకు మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా ఉపకులపతి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యా ర్థులకు ఇంటర్న్‌షిప్‌లు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కెరీర్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ కీలక పా త్ర పోషిస్తోందన్నారు. రెండు రోజుల శిక్షణ మాస్ట ర్ ట్రైనర్ తరహాలో జరుగుతుందని, ఇందులో నిపుణులు ప్రత్యేక మాడ్యూల్స్ ద్వారా అధ్యాప కులకు శిక్షణ ఇస్తారని చెప్పారు. ఆచార్యులు ఈ జ్ఞానాన్ని విద్యార్థులకు అందించి వారిని సరైన కెరీర్ దిశగా తీసుకెళ్లాలని సూచించారు.

అమిత్ చక్రం వీడియో సందేశం ద్వారా మాట్లా డుతూ రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఉన్న అవగాహన ఒప్పందం ద్వారా నైపుణ్య లోటును తగ్గించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలి పారు. భవిష్యత్తులో మరిన్ని సంయుక్త కార్యక్ర మాలు నిర్వహించి విద్యార్థుల ఉపాధి అవకాశా లను పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ఇండియన్ కెరీర్ ఎడ్యుకేషన్--డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్‌పర్సన్ రాకల్ ప్రాప్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విధానాలను మైక్రో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసి ఫలితాల ను విశ్లేషించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచేలా స్మార్ట్ టూల్స్, ఆధునిక పద్ధతులు ఉపయోగించాలని తెలిపారు.

కార్యక్రమ సమన్వయకర్త, సీపీడీసీ డైరెక్టర్ ఆచార్య విజర్ మహ్మద్ మాట్లాడుతూ విద్యా ర్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి సంవత్సరం నుంచే కెరీర్ మార్గదర్శ కత్వం అందిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టర్ ఆచార్య పి. కింగ్ సహా పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో బాలుడి మృతి

## కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 09 :**విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందిన బాలుడి కుటుంబా న్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డి మాండ్ చేశారు. బాలుడి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. సోమవారం దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణుల తో కలిసి ఆయన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కేజీహెచ్‌లో ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్నాయ ని, దీనిపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల ని ఆయన పేర్కొన్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు సరైన విధంగా అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ మంది ప్రజలు కేజీహెచ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. దీంతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంద న్నారు. అయితే అవసరమైన వైద్య సిబ్బంది లేకపోవడంతో రోగులకు సమయానికి మెరుగైన వైద్యం అందించడంలో ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలిపారు.పరిమిత సిబ్బందితోనే వైద్యులు అధిక సంఖ్యలో రోగులకు సేవలు అందిస్తూ తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తున్నారని అ న్నారు. కేజీహెచ్‌కు వచ్చే రోగుల సంఖ్యను దృ ష్టిలో పెట్టుకుని తక్షణమే అవసరమైన పోస్టుల ను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని వాసుప ల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లోనే ఆరేళ్ల వానపల్లి అక్షయ్ కుమార్ చికిత్స పొందు తూ మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాలుడికి శస్త్రచికిత్స జరిగిన రోజునే కేజీహెచ్‌లో మొత్తం 13 సర్జరీలు జరిగినట్లు తెలిపారు. బాలుడి తండ్రి వాచ్‌మన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, ఆ కుటుంబం ఆర్థికంగా ఎంతో దయనీయ స్థితిలో ఉందన్నారు.ప్రభుత్వం మానవత్వంతో స్పందించి ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని, అలాగే ఇలాం టి ఘటనలు పునరావృతం కాకుండా కేజీహె చ్‌లో అవసరమైన సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో 41వ వార్డు కార్పొరేటర్ కోడి గుడ్ల పూర్ణిమ, రొంగలి జగన్నాథం, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 42వ వార్డు అధ్యక్షుడు బీశెట్టి ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.


## -'విబి-జి రామ్ జి' చట్టంపై అవగాహన, ప్రచార కార్యక్రమాలు




- 125రోజుల ఉపాధి పనిదినాల కల్పనపై పోస్టరు, కరపత్రాలు విడుదల
- ఈ చట్టం గ్రామాల్లో నివసించే ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుపరచుతుంది
- జిల్లాలో గ్రామిణ ప్రజల వలసలను అరికడుతుంది
- గ్రామీణ ఉపాధి రంగంలో విప్లవాత్మక మార్పులు
- జిల్లా కలక్టరు ఎం.రాంసుందరరెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,విజయనగరం. మార్చి, 09:** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'వికసిత భారత్ - రోజ్‌గార్ మరియు ఆజీవిక మిషన్ (గ్రామీణ)' (విబి-జిఆర్ఎబి జి) చట్టం-2025పై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా "జన్-సంవాద్" ప్రచార కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డిడబ్ల్యుఎంఎ) ద్వారా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలక్టరు ఎం.రాం సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కలక్టరేటు ఆడిటోరియంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలక్టరు వికసిత భారత్ - రోజ్‌గార్ మరియు ఆజీవిక మిషన్ (గ్రామీణ)' (విబి-జిఆర్ఎఎం జి) చట్టం-2025పై ఉపాధి 125 రోజుల పనికల్పనపై పోష్టరును, కరపత్రాలను జిల్లా కలక్టరు ఎం.రాం సుందర్ రెడ్డి విడుదల చేసారు. వికసిత భారత్-2047 దార్శనికతలో భాగంగా, పాత ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఎ) స్థానంలో ఈ నూతన చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందని నైపుణ్యాభివృద్ధి మరియు దీర్ఘకాలిక ఆస్తుల సృష్టి లక్ష్యంలో భాగంగా ఈ నూతన పథకం కేవలం కూలీ పనులకు మాత్రమే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పన మరియు వాతావరణ మార్పులను తట్టుకునే పనులకు ప్రాధాన్యతనిస్తుందని కలక్టర్ తెలిపారు. నవ చట్టంలో ముఖ్యంశాలు వివరిస్తూ పని దినాల పెంపులో భాగంగా ఏటా ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి హామీ, వేగవంతమైన వేతనాలు కల్పిస్తూ పని చేసిన 15 రోజుల్లోగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ, పని కోరిన 15 రోజుల్లోగా పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లింపు, డిజిటల్ పారదర్శకతలో కృత్రిమ మేధ (ఏఐ), జిపిఎస్ మరియు మొబైల్ యాప్‌ల ద్వారా పనుల పర్యవేక్షణ, అవినీతికి తావులేని పాలన, రైతులకు వెసులుబాటుకు పంటల సాగు మరియు కోత సమయాల్లో కూలీల కొరత రాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపివేసే వెసులుబాటు ఉంటుందని వివరించారు. ప్రధానంగా దృష్టి సారించే నాలుగు అంశాలు గురించి తెలిపుతూ నీటిభద్రతలో భాగంగా చెరువులు, కాలువల పునరుద్ధరణ మరియు భూగర్భ జలాల రీఛార్జ్, గ్రామీణ మౌలిక వసతులు రోడ్లు, అంగన్‌వాడీలు, స్కూల్ భవనాలు, సోలార్ లైట్లు మరియు క్రీడా మైదానాల నిర్మాణం. జీవనోపాధి వనరులు పశువుల షెడ్లు, కోల్డ్ స్టోరేజీలు, వర్మి కంపోస్ట్ యూనిట్లు మరియు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు. ప్రకృతి వైపరీత్యాల నివారణలో భాగంగా వరద కాలువలు, తుఫాను షెల్టర్లు మరియు విస్తృత స్థాయిలో మొక్కల పెంపకం. ఈ చట్టం ద్వారా గ్రామాల్లో నివసించే ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే కాకుండా, జిల్లాలో గ్రామాలలో వలసలను అరికట్టి గ్రామాలను స్వయం సమృద్ధంగా తీర్చిదిద్దడమే ఈ 'విబి-జి రామ్ జి' పథకం ఉద్దేశ్యంమని ఆయన తెలిపారు. ఈ మార్పులపై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రతి కూలీకి మరియు రైతుకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని కలక్టరు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డిడబ్ల్యుఎంఎ) పిడి ఎస్. శారద దేవి, డిఆర్ఓ సత్తిబాబు, డిఆర్డిప పిడి శ్రీనివాస్ పాణి, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఇ.మురళి, డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, బి. శాంతి, కళావతి, సి.పి.ఒ. బాలజి, హౌసింగు పిడి మురళీధర్, డి.ఇ.ఒ., మణిక్యంనాయుడు, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, డి.పి.ఒ జిల్లా అధికారులు తదితరులు పాల్గోన్నారు.




## ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 'డయల్ యువర్' కార్యక్రమంలో 46 వినతులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 09 :**విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందు కు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీ డీ సీఎల్ సీఎండీ' కార్యక్రమానికి ఈ సోమవారం 46 వినతులు వచ్చినట్లు సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, ఐఏఎస్ తెలిపారు.విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉద యం నిర్వహించిన కార్యక్రమంలో వినియోగదా రులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎం డీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా లో-వోల్టే జ్ సమస్యలు, విద్యుత్ స్తంభాల మధ్య వైర్లు వేలాడడం, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లుల సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, కొత్త విద్యుత్ కనెక్షన్ల మంజూరు, బిల్లులో పేరు మా ర్పు, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు, విద్యుత్ స్తంభాలపై వాణిజ్య ప్రకటనల నంబర్ల ముద్రణ వంటి అంశాలపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి మాట్లాడుతూ 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అలాగే వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవడానికి విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబర్ 9493681912 కు సందే శం పంపించడం ద్వారా కూడా అధికారుల దృష్టి కి తీసుకురావచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి. సూర్యప్ర కాష్, టి. వనజ, సీజీఎంలు వి. విజయలలిత, ఎల్. దైవప్రసాద్, జీఎంలు ఎం. ఝాన్సీ, వి.వి.ఎ స్.ఎన్.వి. ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి వుంది : పల్లా



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,మార్చి 09 :**మహా విశాఖ నగరపాలక సంస్థ 86 వ వార్డు రాజీవనగర్ లో వార్డు టీడీపీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతిమనిషి జీవితంలో ప్రతినిత్యం తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ప్రతి మహిళ ఒక విశిష్టమైన స్థానం కలిగి ఉంటుందని తెలిపారు , ఒక మహిళ ఉద్యోగస్తురాలైతే నిత్యం ఎన్నో కష్ట, నష్టాలకు ఎదురొడ్డుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళామణులను సత్కరించుకోవడమన్నది చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక వార్డులో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా సత్కరించి, వారికి చీరలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్, స్థానిక వార్డు నాయకులు రమేష్,నాగార్జున, వెంకటేష్,బుజ్జమ్మ,గణపతి, నాయుడు, సాగి శ్రీను, రామకృష్ణరాజు, స్థానిక మహిళ నాయకురాలు బేబీ కుమారి,మౌనిక,సుజాత, శ్యామల లక్ష్మి,ఝాన్సీ,శారద, రమ్య, శివపార్వతి,గాయత్రి, సత్య, అనిత, శైలజ,జ్యోతి,భార్గవి,పద్మ, లక్ష్మీప్రభ, శ్రీదేవి,విజయ,అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




**పాడేరు, పెన్ పవర్, మార్చ్ 9:**కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు.

అంగన్‌వాడీ వ్యవస్థ చిన్నారుల ఆరోగ్యం, పోషణకు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించి పలు సంక్షేమ చర్యలు చేపడుతోందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు అందుతున్న వేతనం సుమారు రూ.10,500 ఉండగా, దానిని రూ.11,500కు పెంచుతూ అదనంగా రూ.1,000 ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ సహాయకుల వేతనాల పెంపుపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని చెప్పారు.

అలాగే రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, అవసరమైన సామగ్రి అందించడం, చిన్నారులకు పోషకాహారం అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ మెరుగుపడేందుకు అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, కార్యకర్తల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మహిళా నాయకులు మహేశ్వరీ, కళావతి, వార్డ్ సభ్యులు రాంబాబు, మల్లేష్, ప్రసాద్, రాజేంద్ర, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బోడ కొండమ్మ శాంభరి దేవి ఉత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

**ఈ నెల 15 నుంచి 17 వరకు ఘనంగా ఉత్సవాలు**




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 9:**భక్తుల ఆరాధ్య దైవమైన గూడెం కాలనీ బోడ కొండమ్మ శాంభరి దేవి అమ్మవారి వార్షిక ఉత్సవాలను ఈ నెల 15 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు పసుపులేటి వినాయకరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయం వద్ద గ్రామ పెద్దలు, మహిళల సమక్షంలో ఉత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భజనలు, కోలాటం, దింసా వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల చివరి రోజున పసుపులేటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్కలి కామేశ్వరరావు, దొండ కాళేశ్వరరావు, పసుపులేటి రామకృష్ణ, కొర్ర మల్లేశ్వరరావు, పసుపులేటి రామ్మూర్తి, పసుపులేటి సూర్యనారాయణ, కొక్కుల విశ్వనాథం, సేవ ప్రేమ్ కుమార్, కొక్కుల మహేష్, పసుపులేటి చైతన్య వర్మ, మడపల గోపాలకృష్ణ, పసుపులేటి కిషోర్ చంద్ర, కొక్కుల లావణ్య గీత, కుమారి, పసుపులేటి పెద్దమ్మ, కంట భవాని, సేవా అమ్మాజీ, పసుపులేటి దేవుడమ్మ, జీకే వీధి-2 ఎంపీటీసీ రాజులమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఉత్సవాలు కు మాజీ మంత్రి కి ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు



**తగరపువలస , పెన్ పవర్ మార్చి 09:**భీమిలి లో ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే నూకాలమ్మ ఉత్సవాలు కు హాజరు కావాలని నిత్య ఆధ్యాత్మిక దైవా ఆరాదికులు అయిన (మాజీ మంత్రి) ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు సోమ వారం నూకాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలకడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అక్కరమాని రామానాయుడు,శిల్లా కరుణాకర్ రెడ్డి,గంటా నూకరాజు,కరుభుక్త ప్రభాకర్ నాయుడు,భాగం స్వాతి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలే.





- హుకుంపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు
- సకాలంలో సేవలు అందకపోతే శాఖపరమైన కఠిన చర్యలు తప్పవు
- రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు

**హుకుంపేట, పెన్ పవర్ మర్చి09:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హుకుంపేట మండలంలో క్షేత్రస్థాయి యంత్రాంగం పనితీరును పరిశీలించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములియాపుట్టు గ్రామ సచివాలయాన్ని, మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ములియాపుట్టు గ్రామ సచివాలయంలో జరిగిన ఆకస్మిక తనిఖీలో డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లు విధుల్లో ఉన్నట్లు గుర్తించారు. కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే స్థానిక పంచాయతీ సెక్రటరీ వేరే గ్రామంలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తుండటంతో తమ పనులు ఆగిపోతున్నాయని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారులు, తక్షణమే ఎంపిడిఓ తో మాట్లాడి, సదరు సెక్రటరీని తిరిగి ములియాపుట్టు సచివాలయంలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ?అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో వి ఆర్ ఓ లు మరియు రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే పి జి ఆర్ ఎస్ పిటిషన్లు మరియు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించే సమయంలో ఈ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో వారికి వివరించాలని సూచించారు. ప్రతి సేవను నిర్ణీత గడువు (ఎస్ ఏల్ ఏ) లోపే పూర్తి చేయాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా గడువు దాటి పెండింగ్‌లో ఉండకూడదని (బియాండ్ ఎస్ ఏల్ ఏ ) స్పష్టం చేశారు. ?ప్రజలకు సకాలంలో మరియు పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అసరాడలో మెగా రక్తదాన శిబిరం






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 9:** జీకేవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని అసరాడ గ్రామంలో శ్రీ శ్రీ విశ్వశాంతి జ్యోతిర్మయి బాబా ధ్యాన మందిరం వద్ద సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సలిమితి రామారావు ఆధ్వర్యంలో ఆయన మనుమడు రాజా రవి కిరణ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నర్సీపట్నం బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన ప్రాముఖ్యతపై నర్సీపట్నం బ్లడ్ సెంటర్ సిబ్బంది సాయి, సోని, ఇంద్ర, శివ, దిలీప్ విద్యార్థులు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తదానం వల్ల ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి నర్సీపట్నం బ్లడ్ సెంటర్ తరపున ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. “మనం ఇచ్చే రక్తం మరొకరి జీవితాన్ని నిలబెడుతుంది” అనే నినాదంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం బ్లడ్ సెంటర్ వైద్య బృందం, గ్రామ పెద్దలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బంగారమ్మతల్లి 3వ వార్షికోత్సవం



**ఆనందపురం, పెన్ పవర్ మార్చ్ 9 :** మండలంలోని చందక పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో శ్రీ బంగారమ్మ తల్లి తల్లి 3వ వార్షికోత్సవం సందర్భంగా భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అదేవిధంగా గ్రామంలో ఉన్న కోలాట బృందం వారిచే గుడి వద్ద కోలాటం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా 2వేల మంది భక్తులకు అన్నసంతర్పణ చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించగా, గ్రామ ప్రజలు సైతం స్వచ్ఛందంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వార్షికోత్సవం గ్రామ ఐక్యతను ప్రతిబింబించేలా ఘనంగా జరిగింది

## గొడుగుమామిడి,నల్లబెల్లి పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయ సిబ్బందికి ఘన సన్మానం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గొడుగు మామిడి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు జి. రాము,టి. కనకమహాలక్ష్మి,జి. హైమావతి మరియు భాషా వాలంటీర్ కుమారి వీణలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. దేముడు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు యు. అప్పల నరసింహారావు(ఎంఈఓ--1),కె. రామన్న (ఎంఈఓ--2) దుస్సాలులతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవం ఎంతో ముఖ్యమని, తల్లి, అక్క, చెల్లెలుగా మహిళలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నల్లబెల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ప్రధానోపాధ్యాయురాలు ఎస్. లక్ష్మి మరియు మహిళా భాషా వాలంటీర్ వి. విజయలక్ష్మిని మండల విద్యాశాఖ అధికారులు శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి పాఠశాల ఉపాధ్యాయులు బాలకృష్ణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## దామనపల్లిలో రెవెన్యూ అవగాహన సదస్సు

- అర్జీల పరిష్కారంపై వివరాలు సేకరణ.. ప్రజలకు సూచనలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి9:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2024లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు పరిష్కరించబడ్డాయా లేదా అన్న వివరాలను సేకరించేందుకు మరియు పరిష్కారం కాని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు. ఈ మేరకు శనివారం దామనపల్లి పంచాయితీ కేంద్రంలో రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, పట్టాలు మార్పిడి, పీజీఆర్ఎస్, భూ సర్వే వంటి అంశాలపై వస్తున్న ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు సరైన సమాచారం తెలుసుకొని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రజల్లో ఉన్న అపోహలకు అధికారుల ద్వారా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాస్, వీఆర్వో తగ్గి రామారావు, రైతులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డులు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జెడ్ సి కి వినతి



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 09** జీవీఎంసీ 76 వార్డు పరిధి పాత కర్ణవానిపాలెంలో శాశ్వత నిర్వాసితులు తమ గోడును జోన్ 9 జోనల్ కమిషనర్ శేషాద్రి కు వినతిపత్రం ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా స్థానిక నిర్వాసితులు మాట్లాడుతూ తమ ఈ ప్రాంతంలో చేస్తోన్న రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా జీవీఎంసీ గుత్తేదారుడు వెంకటేశ్వర కన్స్ట్రక్షన్ పనులను నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు. వారు చేస్తున్న ఈ పనులు సకాలంలో పూర్తికాక నత్త నడకన జరగడంతో స్థానికులకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ కు వివరించారు . ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా కాలువలు తవ్వి వాటి పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రత్యమ్నాయంగా కాలువల మీద కర్రలు, చెక్కలు వేసుకుని నడవవలసి వస్తోందని అన్నారు. ఆ సమయంలో వృద్దులు, పసిపిల్లలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఈ పనుల్లో ఇనుప రాడ్లు ఉండడంతో ఎవరైనా ప్రమాదవశాత్తు పడిపోతే ఎటువంటి ప్రమాదానికి గురి అవుతారేమోనని స్థానికులు భయభ్రాంతులను చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జోనల్ కమిషనర్ కు వినతిపత్ర రూపంలో అందజేశారు . వీలున్నంత త్వరలోనే ఈ పనులను పూర్తి చేసి ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా చూడాలని కోరారు .

# ముంచంగిపుట్టులో ముగిసిన ఆదివాసి సత్యాగ్రహయాత్ర





- మండలంలో ఆదివాసి సత్యాగ్రహయాత్రకు సహాయ సహకారులు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు.
- అల్లూరి జిల్లా జేఏసీ కన్వీనర్ రామారావు దొర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 09.** ముంచంగిపుట్టు మండల పరిధిలో గత మూడు రోజులుగా పలు పంచాయితీల గ్రామాల గిరిజన ప్రజలకు ఆదివాసి సత్యాగ్రహయాత్ర ద్వారా చట్టాలు, హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పించమని అల్లూరి జిల్లా జేఏసీ కన్వీనర్ రామారావుదొర అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. మండల పరిధిలో బీటా, జఫ్ఫారు, కిలగాడ, చీడిపుట్టు, బరడ, లబ్బూరు, లక్ష్మీపురం, పెదగూడ, కరిముఖిపుట్టు, రాములు, భూసిపుట్టు, ధూళిపుట్టు పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.
మండల పరిధిలో గ్రామాలలో తిరిగి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం కొరకు అవగాహన పరిచి చట్టం ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించామనీ, మండల పరిధిలో ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర ముగించమని ఆయన అన్నారు. కరీముక్కిపుట్టు, కిలగడ పంచాయతీ కేంద్రాల్లో జీవో నెంబర్ 3, 1/70 చట్టం గిరిజన ప్రాంతాల్లో నియామకాలు చేపట్టిన ఉపాధ్యాయలను తక్షణమే వెనక్కి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని కోరుతూ గిరిజన ప్రాంతంలో హక్కులపై ఆయా పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించమని రామరావుదొర అన్నారు. అలాగే మంగళవారం నుండి పెదబయలు మండలంలో సత్యాగ్రాహ యాత్ర నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. మన హక్కులు చట్టాలను రక్షించుకోవడానికి గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు, మేధావులు ఉద్యోగ వర్గ ప్రతి ఒక్కరు పాల్గొని హక్కుల కోసం పోరాటానికి నడుము బిగించాలన్నారు. ముంచంగిపుట్టు మండలంలో మూడు రోజులుగా యాత్రకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నామని, ఆదివాసి జేఏసీ అల్లూరి జిల్లా శాఖ తరుపున పోలీస్ శాఖకు, మీడియాకు, ఉపాధ్యాయ, ఉద్యోగ, రాజకీయ ఆదివాసి నిరుద్యోగులకు యువతకు, మహిళలకు, పెద్దలకు అన్ని గ్రామాల ప్రజలకు ఆదివాసి జేఏసీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేస్తున్నట్లు రామావురావు దొర అన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు పై అవగాహన కార్యక్రమం



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 09**
ఎ ఐ రంగంలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు బ్రోవ్ ఎ ఐ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎ ఐ ఒలింపియాడ్ కార్యక్రమానికి సంబంధించి సంస్థ ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధి ఎం ఎల్ ఎ పల్లా ను మర్యాదపూర్వకంగా కలిశారు.
బ్రోవ్ ఎ ఐ సంస్థ అధినేత ప్రుధ్వి ,సిబ్బంది గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు కలసి ఎ ఐ ఒలింపియాడ్ కార్యక్రమం వివరించారు . ఈ సందర్భంగా విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు పై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఎ ఐ ఒలింపియాడ్ పోటీలు 3వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టెక్నాలజీపై ఆసక్తి పెంపొందించడం, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం మరియు భవిష్యత్తు అవకాశాలకు విద్యార్థులను సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , ఇలాంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహించడం అవసరమని ,. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకోగలరని పల్లా అన్నారు .

## 48వ వార్డులో అభివృద్ధి పనులకు వేగం -- జై భారత్ నగర్‌లో డ్రైనేజీ పనులు పరిశీలించిన కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్

### గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం





**విశాఖ, మార్చి 9:(పెన్ పవర్)**
జీవీఎంసీ 48వ వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మరియు జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. "గుడ్ మార్నింగ్ గంకల" పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా వార్డు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం జై భారత్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న మెయిన్ డ్రైనేజీ మరియు కాలువల నిర్మాణ పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వార్డులోని పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు.
ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జై భారత్ నగర్‌లో చీకటి ప్రదేశాలలో నూతన వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ, "గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రజలు అందిస్తున్న వినతులను పరిశీలించి జీవీఎంసీ కౌన్సిల్‌లో చర్చించి మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నాం" అని తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా వందలాది సమస్యలు పరిష్కారమయ్యాయని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా 48వ వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. కార్పొరేటర్ నిరంతరం అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తున్నందుకు వార్డు ప్రజలు ఆమెను అభినందించారు.

## ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లో ప్రభుత్వం నిమగ్నం



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 09**
జీవీఎంసీ 66 వార్డులో గాజువాకలో రద్దీగా ఉండే ఇందిరా కాలనీ లో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేని పనులన్నీ గాజువాక ముద్దుబిడ్డ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదేశాలతో జరుగుతున్న అభివృద్ధి ఈ కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం, సంక్షేమం, అభివృద్ధి, కుటుంబాల భద్రత, ముఖ్యంగా యువత ఉద్యోగ అవకాశాలు, సాధ్యం కావాలంటే ఈ కూటమి ప్రభుత్వానికే సాధ్యపడుతుంది, దగ్గరుండి పనులను వార్డు అధ్యక్షుడు గోమడ వాసు దగ్గరుండి పరిశీలించడం విశేషం .

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అవగాహన సదస్సులు

### రేషన్, భూసర్వే, పిజిఆర్ఎస్ అంశాల్లో గ్రామస్తులకు వివరణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 9:** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 2024 లో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రజా అర్జీలను పరిష్కరించడం, అలాగే పరిష్కారం కాని సమస్యలను చట్టబద్ధంగా తీర్చడం కోసం అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రేషన్, పట్టాలు మార్పిడి,పిజిఆర్ఎస్,భూ సర్వే వంటి అంశాలపై గ్రామస్తులకు వివరాలు అందించడం, అలాగే ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చే ఫీడ్‌బ్యాక్ ద్వారా పాజిటివ్ సూచనలను పంచడం వంటి వాటిపై తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆదేశాల మేరకు సంకడా, పెదవలస, రింతాడ గ్రామాల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. పెదవలస మరియు రింతాడ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సప్పుగెడ్డ ఆనంద్,పేసా గ్రామకమిటీ సభ్యులు, స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. సదస్సులో ప్రజలకు వారి సమస్యలను ఎలా పరిష్కరించవచ్చో, ప్రభుత్వ విధానాలపై పూర్తి అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కొనసాగింది. అధికారులు గ్రామస్తుల సమస్యలను గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులలో ప్రభుత్వ పై విశ్వాసం పెరుగుతూ, పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ అందించడం సాధ్యమయ్యిందని అధికారులు పేర్కొన్నారు.

# శృంగవరంలో పర్యటించిన కేంద్ర బృందం....







**నాతవరం,పెన్ పవర్ (మార్చి 09):** గుడ్ గవర్నెన్స్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాతవరం మండలంలోని శృంగవరం గ్రామంలో సోమవారం ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం పర్యటించింది. బృందం రాకతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రహదారులపై ముగ్గులు వేసి, గ్రామాన్ని ఆకర్షణీయంగా అలంకరించి బృందానికి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా కేంద్ర బృందం టీమ్ డాక్టర్ జావీద్ నభీ,
డి.దీపేంద్ర కుమార్,
ఓఎస్‌డీ శ్రీనాథ్ లు గ్రామంలో విస్తృతంగా పర్యటించి పంచాయతీ నిర్వహణ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించింది. ముఖ్యంగా వాట్సాప్ గవర్నెన్స్, స్వర్ణ పంచాయతీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల విధానాన్ని అధికారులు వివరించారు. గ్రామంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్యం, మౌలిక వసతులపై కూడా బృందం సమాచారం సేకరించింది. కేంద్ర బృందం సమర్పించే నివేదిక ఆధారంగా గుడ్ గవర్నెన్స్ అవార్డును ప్రకటించనున్నారు. ఈ విభాగంలో విజేతగా శృంగవరం గ్రామం ఎంపికైతే కేంద్ర గ్రామాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ కోటి ప్రోత్సాహక నిధి మంజూరు చేయనున్నారు. అలాగే పంచాయతీ సర్పంచ్, కార్యదర్శిని ఢిల్లీకి ఆహ్వానించి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణమూర్తి, డీపీఓ సందీప్,తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నంది పల్లి వెంకట రమణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య,గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణరావు,మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు,నేతల విజయకుమార్, డి డి వో నాగలక్ష్మి, ఎంపీడీవో ఎం.సత్య శ్రీనివాస్, స్థానిక ఎస్సై వై.తారకేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కే.మూర్తి బాబు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సబ్బి కుమారస్వామి, గవిరెడ్డి త్రినాథ్,ఉలబాల యర్రయ్యమ్మ,ఎంపీటీసీ కాళ్ల పార్వతి, పంచాయతీ కార్యదర్శి వనిమిన శ్రీనివాసరావు, ఏపీవో కొండాజి,ఏపీఎం కనకరాజు,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవదత్తు, హౌసింగ్ ఏఈ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం పునఃప్రారంభం ఘనంగా



**అనకాపల్లి మార్చ్ 9(పెన్ పవర్)** అనకాపల్లి పట్టణంలోని శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం పునఃప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.
కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భీమరసెట్టి రామ్కీ మరియు చైర్మన్ పీల నాగ శ్రీను పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో 56వ వార్డు జనసేన నాయకుడు పెంటకోట శివ కూడా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించారు.
ఆలయం పునఃప్రారంభాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరిగింది.

# పార్క్ స్థలం ఆక్రమించిన వారిని కఠినం గా శిక్షించాలి





**గాజువాక : పెన్ పవర్ ,మార్చి 09** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం, 75 వ వార్డు నీలాపు వీధి, పెంటమాంబ ఆలయం ఎదురుగా ఉన్న 2 ఎకరాల పార్కు స్థలంలో లో అక్రమ నిర్మాణాలు తొలగించి, వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి అని డైరెక్టర్ ఎ పి స్టేట్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మొల్లి పెంటిరాజు అధికారులను కోరారు .

జీవీఎంసీ 75వ వార్డ్ నీలపూ వీధి, సర్వే నెంబర్ 79, పెంటమాంబ ఆలయం ఎదురుగా ఉన్న సుమారు 2 ఎకరాల పార్కు స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారని . ఈ విషయంపై నీలాపు వీధి, పాత అయ్యన్న పాలెం, ముసలినాయుడుపాలెం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారని .

స్థలాన్ని పార్కు నిర్మాణం చేపట్టాలని, గంగవరం ఆదాని పోర్టు వలన వస్తున్న వాయు కాలుష్యాన్ని, చుట్టుకుపక్కల ప్రాంతాల వారికి కాలుష్యం వలన కాస్త ఉపశమనం కలిగేలా, పార్కు నిర్మాణం చేపట్టాలని గతంలో జీవీఎంసీ వారి ఆర్థిక సహాయంతో సుమారు 55 లక్షల వరకు నిధులు మంజూరు చేసి కాంపౌండ్ వాల్ మరియు ఎస్ డబ్ల్యు డ్రైన్లు నిర్మాణం చేపట్టారని , కానీ ప్రస్తుతం ఈ స్థలంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ వ్యాపార కార్యకలాపాల కోసం అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. వీటిని సిబ్బందితో పరిశీలించి ఆ అక్రమ నిర్మాణాలను కూలగొట్టి, పార్కు స్థలాన్ని పరిరక్షించాలని, వారిపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజా అవసరాల కోసం ఉపయోగపడే ఆ పార్కు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు .

75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, 75వ వార్డు ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, జిల్లా బి సి నాయకుడు దొమ్మేటి పెరుమాళ్ళు, 75 వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, గాజువాక తెలుగుయువత అధికార ప్రతినిధి నక్కా గంగరాజు తదితరులు ఆక్రమణ కు పార్క్ స్థలాని పరిశీలించారు .





# ప్రగతి పథంలో పార్వతీపురం మన్యం

స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం దిశగా సరికొత్త అధ్యాయం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ?పార్వతీపురం. మార్చి 09:** పార్వతీపురం మన్యం జిల్లా చరిత్రలో ఒక అరుదైన గౌరవం దక్కింది. వెనుకబడిన ప్రాంతంగా ఒకప్పుడు గుర్తింపు పొందిన ఈ జిల్లా, నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతూ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా 2027 నూతన సంవత్సర క్యాలెండర్‌లో మన జిల్లాకు సంబంధించిన అభివృద్ధి దృశ్యాలు చోటు చేసుకోవడం గర్వకారణంగా నిలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ అధికారిక క్యాలెండర్‌లో భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'మెగా పీటీఎమ్ 3.0' (వీవస్త్రుూవీ 3.0) ఆత్మీయ సమావేశ దృశ్యం ప్రచురితమవ్వడం విశేషం. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు, ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల మధ్య పెరుగుతున్న సమన్వయానికి ఈ చిత్రం ఒక నిదర్శనం. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతుల ఏర్పాటు వంటి అంశాలు జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలబెడుతున్నాయి. "మనం ఈరోజు వేస్తున్న అడుగులే రేపటి స్వర్ణాంధ్రకు పునాదులు" అన్న లక్ష్యంతో జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌లో పార్వతీపురం మన్యం జిల్లా ఒక రోల్ మోడల్‌గా నిలవడమే ఈ ప్రయత్నాల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా క్యాలెండర్‌లో చోటు దక్కడం, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలకు ఆరంభం మాత్రమేనని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆలోచనల నుంచి పుట్టిన ముస్తాబు కార్యక్రమం ?పార్వతీపురం మన్యం జిల్లా ప్రగతి పథంలో అడుగులు వేస్తోంది అనడానికి ఇక్కడ అమలవుతున్న ముస్తాబు కార్యక్రమం ఒక సజీవ నిదర్శనం. జిల్లా కలెక్టర్ గారు తన సొంత ఆలోచనలతో వినూత్నంగా ప్రవేశపెట్టిన ఈ ముస్తాబు కార్యక్రమం నేడు కేవలం జిల్లాకే పరిమితం కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అమలు కావడం మన జిల్లాకు దక్కిన గొప్ప గుర్తింపు. పాఠశాలల రూపురేఖలను మార్చడమే కాకుండా, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలనే లక్ష్యంతో రూపొందిన ఈ వినూత్న ఆలోచన రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది. మన్యం జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ఇటువంటి సాహసోపేతమైన, నిర్మాణాత్మకమైన నిర్ణయాలు జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి అనడంలో సందేహం అక్కర్లేదు!

# ప్రపంచ గ్లోకోమా వారోత్సవాలు సందర్భంగా కంటి పరీక్షలు



**కాకినాడ పెన్ పవర్, మార్చి 9:**కాకినాడప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా కంటి పరీక్షలు, అవగాహన సదస్సు

ప్రపంచ గ్లకోమా (నీటి కాసుల వ్యాధి) వారోత్సవాల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కంటి పరీక్షలు మరియు గ్లకోమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి, కాకినాడ వారి సహకారంతో నిర్వహించారు.మార్చి 8 నుంచి 14 వరకు జరుగుతున్న ప్రపంచ గ్లకోమా వారోత్సవాల నేపథ్యంలో "గ్లకోమా లేని ప్రపంచం కోసం ఐక్యత" అనే థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ సిబ్బందిలో 84 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 54 మందికి కంటి అద్దాల అవసరం ఉన్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహా నాయక్ మాట్లాడుతూ కంటిలో నీటి ఒత్తిడి పెరగడం వల్ల సున్నితమైన కంటి నరంలో మార్పులు వచ్చి చూపు తగ్గే ప్రమాదం ఉంటుందని తెలిపారు. గ్లకోమా వ్యాధిని ముందుగానే గుర్తించి, నీటి ఒత్తిడిని నియంత్రించే మందులను సక్రమంగా వాడితే వ్యాధిని నియంత్రించవచ్చని చెప్పారు.అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డి.యం.ఓ డా. ఐ. ప్రభాకర్, ఏ.ఓ శ్రీమతి జి. దేవకుమారి, జిల్లా అంధత్వ నివారణ మేనేజర్ డా. వి. శ్రీవిద్య, డా. కమల్‌నాద్, డా. ప్రత్యూష, ఆప్తాల్మిక్ ఆఫీసర్లు కె. చంద్రశేఖర్, యోగేశ్వరి, రజిత, అలాగే శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి, కాకినాడ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళశాల లో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ విగ్మాట్--2026





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ 09 :** విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్, దువ్వాడలోని మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 9 ,10 తేదీలలో విగ్మాట్--2026 జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ నిర్వహించారు. ఎ జర్నీ టువార్డ్స్ ఎక్సలెన్స్ అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల నుండి విద్యార్థులు, మేనేజ్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమం స్వాగత నృత్యంతో ప్రారంభమై, అనంతరం ప్రార్థనా గీతం మరియు అతిథుల చేత దీపప్రజ్వలన జరిగింది. ఈ సందర్భంగా ఎంబీఏ విభాగాధిపతి మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు నాయకత్వం, నవీన ఆలోచనలు మరియు పారిశ్రామిక దృక్పథంను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.


ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. కె. రవి కుమార్ ఐఐఎం ప్రొఫెసర్, డా. కె. పి. రావు సీనియర్ జనరల్ మేనేజర్ -- ప్రాజెక్ట్స్, ఐఎస్పీ రాజయ్యపేట, చి. సాయి స్వరూప్ సీనియర్ సేల్స్ మేనేజర్, రక్షా పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి, ఎం. సర్వాణి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, విశాఖపట్నం హాజరయ్యారు. తమ ప్రసంగాల్లో వారు మేనేజ్‌మెంట్ విద్యార్థులు ప్రపంచ వ్యాపార రంగంలో రాణించాలంటే విశ్లేషణాత్మక ఆలోచన, నైతిక నాయకత్వం మరియు నిరంతర అభ్యాసం ఎంతో అవసరమని తెలిపారు. పరిశ్రమల అనుభవం, ప్రాయోగిక జ్ఞానం మరియు వ్యూహాత్మక నిర్ణయ సామర్థ్యం అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నెట్‌వర్కింగ్ సామర్థ్యం, సృజనాత్మకత మరియు నాయకత్వ లక్షణాలు సాధించాల్సిన అవసరాన్ని కూడా వ వివరించారు.మేనేజ్‌మెంట్ మీట్‌లో భాగంగా కనెక్ట్ ఎక్స్, ఫిన్ ఫ్రెన్జ్, థింక్ ట్యాంక్, స్క్విడ్ గేమ్, గ్రాండ్యూర్ గాలా, మిస్టరీ రన్ వంటి పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, జట్టు భావన, సమస్యల పరిష్కార నైపుణ్యాలు మరియు మేనేజ్‌మెంట్ సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించబడ్డాయి.దేశవ్యాప్తంగా దాదాపు 20 కళాశాలల నుండి విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విగ్మాట్--2కె26 విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, కొత్త ఆలోచనలను పంచుకునేందుకు మరియు వ్యాపార రంగంలోని వాస్తవ సవాళ్లను అర్థం చేసుకునేందుకు ఒక మంచి వేదికగా నిలిచిందని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ మాట్లాడుతూ ఇటువంటి జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ కార్యక్రమాలు విద్య మరియు పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు తమ నాయకత్వ లక్షణాలు మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ఇటువంటి వేదికలను వినియోగించుకోవాలని సూచించారు.

రెక్టర్ డా. వి. మధుసూదన రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యూహాత్మక ఆలోచన మరియు నిర్ణయ సామర్థ్యాలను పెంపొందిస్తాయని పేర్కొని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంబీఏ విభాగాన్ని అభినందించారు. అలాగే డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. చి. హరి గోవింద రావు కూడా సభను ఉద్దేశించి మాట్లాడి ఈ జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎంబీఏ విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటంపై కళాశాల నిర్వహణ, అధ్యాపకులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత ముఖ్యం

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- పీజీఆర్ఎస్ వేదికలో 116 వినతులు స్వీకరణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 09:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుండి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో కాలయాపన చేయకుండా, అర్జీదారులకు సంతృప్తి కలిగేలా నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం 5:15 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మొత్తం 116 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ వినతుల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 28 అర్జీలు రాగా, సెర్ప్ విభాగంలో 26, పంచాయతీ రాజ్ శాఖకు 14, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో 10 వినతులు అందాయి.

రెవెన్యూ క్లినిక్ సందర్శన: అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ అక్కడే ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ డెస్క్‌లను సందర్శించారు. మండలాల వారీగా ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన భూ సంబంధిత సమస్యల స్వభావాన్ని అడిగి తెలుసుకున్నారు. నేరుగా దరఖాస్తుదారులతో ముచ్చటించి, వారి సమస్యల పరిష్కారానికి సంబంధించి అక్కడికక్కడే రెవెన్యూ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలు పరిష్కారమవ్వాలని ఆయన ఉద్ఘాటించారు.

# గీతం యూనివర్సిటీ భూముల క్రమబద్ధీకరణపై వివాదం కలెక్టర్‌కు వినతిపత్రం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 09 :** గీతం యూనివర్సిటీ ఆక్రమించిందని ఆరోపి స్తున్న వేల కోట్ల రూపాయల విలువైన భూము లను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు నాయకత్వంలో ప్రజలతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఈ వినతిప త్రాన్ని అందజేశారు. గీతం యూనివర్సిటీ సు మారు రూ.5 వేల కోట్ల విలువైన భూములను ఆక్రమించిందని, ఈ భూముల క్రమబద్ధీకరణకు ఇటీవల జీవీఎంసీ అంగీకరించడం ప్రజల్లో ఆందోళన కలిగించిందని ఆయన పేర్కొన్నారు.ఈ భూములపై ఇప్పటికే కోర్టులో కేసు కొనసాగు తున్నప్పటికీ గీతం యూనివర్సిటీ అక్రమ నిర్మా ణాలు చేపడుతోందని ఆరోపించారు. అందువల్ల ప్రభుత్వ భూములను రక్షిస్తూ గీతం యూనివర్సి టీకి ఇచ్చిన అనుమతులను రద్దు చేసి, ఆక్రమిం చిన భూములను వెంటనే



వెనక్కి తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల దేవన్




రెడ్డి, మొల్లి అప్పారావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ, వార్డు స్థాయి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com